

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 200 | ఎడిటర్ : బరిగెల శివ | సోమవారం 16, జూన్ 2025 | పేజీలు 5 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్





# అక్రమార్కులది ఆయువుపట్టు



పార్ట్ టైం అధ్యాపకుల జీవితాలను నాశనం చేయడమే మల్లారెడ్డి లక్ష్యం

అక్రమార్కుల అవకాశవాదం ఆస్తుల సంపాదనకు మూలాధారం

సీఎం రేవంత్ రెడ్డి అభివృద్ధి వ్యూహరచనలకు తూట్లు పొడుస్తున్న కేయూ అధికారులు

ఆచార్య మల్లారెడ్డి అక్రమాలను బలపరచడానికి తన చుట్టూ కేయూలో చెక్కర్లు కొడుతున్న పాత ఎస్పై

నిజాయితీపరులను వేధించటానికి మహిళలను పావులుగా వాడుకుంటున్నది ఎవరు

ఆచార్యుల నిజాయితీని నివారించాలంటే అందరూ ఏకమై కుట్రలు పన్నాల్సిందే

వీసీ,రిజిస్ట్రార్, ప్రిన్సిపాల్, చుట్టూ అక్రమార్కుల కుట్రలు బలపడుతున్నాయి

సూక్ష్మస్థాయి అవినీతి అక్రమాలు కొనసాగించాలంటే ఆ మాత్రం సాంకేతిక పరిజ్ఞానం ఉండితీరాలి

గతంలోని సైబర్ గాల్లు ప్రస్తుత అక్రమార్కులు అంతా ఒకటయ్యారు

భూ కబ్జాదారులకు నేరుగా సహకరిస్తున్న కేయూ అధికారులు

భూకబ్జాదారులపై చర్యలు చేపట్టడంలో ల్యాండ్స్ కమిటీ సభ్యుల జవాబుదారితనం ఏది

ప్రహరీ గోడ నిర్మాణం ఏమోగానీ పైసలన్నీ లూటి అవుతున్నాయి

కేయూలో జరుగుతున్న అవినీతి,అక్రమాలపై జై భీమ్ లైవ్ కి రావాలని సవాల్ విసురుతున్నాం : డాక్టర్ బరిగెల శివ






**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

అధికారం అడ్డం పెట్టుకొని అవినీతి అక్రమాలను కొనసాగించడం అధికార దుర్వినియోగంతో పాటు అధికార నియమాలకు పూర్తి విరుద్ధమని డాక్టర్ బరిగెల శివ తీవ్రంగా హెచ్చరించారు.రాష్ట్రవ్యాప్తంగా ఏ ప్రభుత్వ శాఖలో చూసిన అక్రమ పద్ధతుల తీరు విపరీతంగా కొనసాగుతుందని ఒక వైపు ప్రభుత్వం అవినీతిని అణిచివేస్తుంటే సూక్ష్మస్థాయి పాలన లాంటి అనుభవం తెలిసిన అధికారులు విచ్చలవిడి అవినీతికి పాల్పడుతూ ప్రభుత్వ శాఖలను విభిన్న కోణాల్లో నిర్వీర్యం చేస్తున్నారన్నారు.వారాహాము కు(పంది)కి బంగారు కుర్చీవేసి కూర్చోబెట్టి రాజ్యాధికార బాధ్యతలు ఇస్తే తెల్లవారేసరికి మురికి బొందలో పొర్లుతూ తన స్వభావాన్ని మర్చిపోలేని విధంగా ఏ విధమైన సమాచారాన్ని ఇవ్వగలదో అధికారద్రోహానికి ,అక్రమాలకు, అవినీతికి, పాల్పడుతున్న అధికారుల తీరు కూడా అచ్చం వారాహామును గుర్తుకు చేస్తున్నదన్నారు.బంగారం లాంటి ప్రభుత్వ జీతాలు తీసుకుంటూ అవినీతి సొమ్ము కోసం ఆరాటపడుతూ కంచాలు పట్టుకొని తిరిగే అధికారులను చూస్తుంటే వడ్ల సంచి కాడ పందికొక్కు తెలియకుండానే వడ్ల గింజలన్నిటిని మింగేసినట్లు ప్రభుత్వ కార్యాలయాల సొమ్మును లెక్కలు ఆధారాలు రికార్డులు లేకుంటేనే మాయం చేస్తున్నట్లుగా ప్రభుత్వ వ్యవస్థలో పనిచేస్తున్న కొంతమంది ఉన్నతాధికారుల తీరు

- మిగతా 2లో..



# డోర్నకల్ ఎమ్మెల్యేను కలిసిన జై భీమ్ చైర్మన్

తెలంగాణ శాసనసభ డిప్యూటీ స్పీకర్ గా ఎన్నికయ్యాక ద మొదటిసారి పరస్పర పలకరింపు

ఎస్సీ ఎస్టీలకు జరుగుతున్న అన్యాయాలను డిప్యూటీ స్పీకర్ దృష్టికి తీసుకెళ్లారు

రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ ఎస్టీల అభివృద్ధికి దోహదపడాలని కోరినారు

డోర్నకల్ లోని పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఎమ్మెల్యేతో కలిసి పాల్గొన్నారు

2

# పుణేలో బ్రిడ్జి కూలి నలుగురి మృతి

మహారాష్ట్ర సీఎంతో మాట్లాడిన ప్రధాని మోదీ

పుణెలో ఇంద్రాయణి నదిపై వంతెన కూలి ఘోర ప్రమాదం

ఘటనలో నలుగురు పర్యాటకులు మృతి, పలువురు గల్లంతు

సురక్షితంగా 39 మందిని కాపాడిన సహాయక బృందాలు

మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం ప్రకటించిన ప్రభుత్వం

వంతెనల నాణ్యతపై తనిఖీలకు సీఎం ఆదేశం

భారీ వర్షాలతో ఉద్ధృతంగా ప్రవహిస్తున్న నది

**పుణే, (జై భీమ్ న్యూస్) :**

మహారాష్ట్రలోని పుణెలో ఆదివారం ఘోర దుర్ఘటన చోటుచేసుకుంది. కుండ్‌మాల పర్యాటక ప్రాంతంలో ఇంద్రాయణి నదిపై నిర్మించిన వంతెన ఒక్కసారిగా కుప్పకూలింది. ఈ ప్రమాదంలో నలుగురు పర్యాటకులు మృతి చెందగా, పలువురు నదిలో కొట్టుకుపోయి గల్లంతయ్యారు. సహాయక బృందాలు తక్షణమే రంగంలోకి దిగి 39 మందిని సురక్షితంగా కాపాడాయి. గల్లంతైన వారికోసం ఎన్డీఆర్ఎఫ్ బృందాలు యుద్ధప్రాతిపదికన గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయి. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నది ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. ప్రమాద సమయంలో వంతెనపై అధిక సంఖ్యలో పర్యాటకులు ఉన్నట్లు సమాచారం. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం అందిస్తామని, గాయపడిన వారి చికిత్స ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందని ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ప్రకటించారు. వంతెన శిథిలావస్థకు చేరడం, సామర్థ్యానికి మించి జనం ఉండటమే ప్రమాదానికి కారణమని ఉపముఖ్యమంత్రి అజిత్ పవార్ తెలిపారు. ఇదే ప్రాంతంలో రూ.8 కోట్లతో కొత్త వంతెన నిర్మాణానికి ఇప్పటికే ఆమోదం లభించిందని ఆయన వెల్లడించారు. రాష్ట్రంలోని అన్ని నదీ వంతెనల నిర్మాణ నాణ్యతపై తనిఖీలు (స్ట్రక్చరల్ ఆడిట్) నిర్వహించాలని మరో ఉపముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే ఆదేశించారు. ఈ దుర్ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసి, మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. సహాయక చర్యల గురించి సీఎం ఫడ్నవీస్‌ను అడిగి తెలుసుకున్నారు.






# వారంలోగా రైతు భరోసా, సన్నాలకు బోనస్..

ఆ తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు మంత్రి పొంగులేటి...

2



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# అక్రమార్కులది ఆయువుపట్టు

మొదటి పేజీ తరువాయి

బయలుపరుస్తుందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాకతీయ విశ్వవిద్యాలయం పేరు ప్రఖ్యాతలు చరిత్రలను నిర్మించిన సంగతులను ఎవరము మరిచిపోలేమని అలాంటి భవిష్యత్ తరాన్ని ఇచ్చిన విశ్వవిద్యాలయాన్ని 15 సంవత్సరాలుగా అవినీతి, అక్రమాలు,మోసాలు వెంటాడుతూ విశ్వవిద్యాలయం నిర్మించుకున్న చరిత్ర రూపాలను నాశనం చేస్తుందన్నారు.చాలా కాలం తర్వాత పరిపాలనలో అత్యంత అనుభవజ్ఞుడైన సీనియర్ ఆచార్యుడు సాంకేతిక పరిజ్ఞానానికి కొలువ లేని ఆణిముత్యం లాంటి ఉపకులపతిని కర్నాటి ప్రతాపరెడ్డి రూపంలో కాకతీయ విశ్వవిద్యాలయం పుణ్యానికి నోచుకున్నప్పటికిని మైక్రో లెవెల్ పాలనకు పునాదులు నిర్మించిన ఆచార్య మల్లారెడ్డి రూపంలో విశ్వవిద్యాలయం సమూలంగా నాశనానికి పరిగెడుతుందన్నారు.విద్యార్థులు ఉద్యోగులు, అధ్యాపక ఆచార్యులు స్థానిక ఎమ్మెల్యేలు ప్రజా ప్రతినిధులు అధికారులు అంతా ఏకమై ఆచార్య మల్లారెడ్డి అఘాయిత్యాలు, ఆకృత్యాలు అక్రమాలను, అవినీతిని పెంచి పోషిస్తూ తన సహచర వర్గాలను ఒక ముఠాలుగా ఏర్పరచుకోవడాన్న గమనించి రిజిస్ట్రార్ పదవి నుండి తొలగిస్తే అనుభవజ్ఞులైన నిజాయితీ కలిగిన అధికారులు అంతా ఏకమై అదే ఆచార్య మల్లారెడ్డిని అనధికార అక్రమ పదవిలో కొనసాగిస్తూ అన్ని వర్గాలను మోసం చేస్తున్నారన్నారు.స్వయంగా వీసీ ప్రతాప్ రెడ్డి ఆచార్య మల్లారెడ్డి సేవలను పరిశోధనకు విభాగానికి అకాడమిక్ బోధనకు ఉపయోగించుకుంటామని పలు సందర్భాల్లో విశ్వవిద్యాలయంలోని అన్ని వర్గాలకు హామీ ఇచ్చినప్పటికిని మల్లారెడ్డి కేవలం తన అధికార ఆధిపత్యం తగ్గకుండా సాయంత్రం వేళల్లో పరిపాలన భవనాన్ని అంటిపెట్టుకొని సక్రమంగా ఉన్న పరిపాలన ఫైళ్ళను అన్నిటిని అక్రమాలుగా రూపుదిద్దుతూ విశ్వవిద్యాలయాన్ని ఏ విధంగా నాశనం చేయాలో వీసి ప్రతాపరెడ్డికి రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం , కాకతీయ విశ్వవిద్యాలయ ప్రిన్సిపాల్ ఆచార్య మనోహర్ లకు తలవంపులు తెచ్చే విధంగా తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఐనప్పటికీ పాలన అధికారులంతా తనకు అత్యంత సన్నిహితంగా వ్యవహరిస్తున్నానంటూ విశ్వవిద్యాలయాన్ని శాసించే క్రమంలో 'అక్రమమైన అడ్డుదారులను పెంచి పోషిస్తున్నారన్నారు.తన పలుకుబడికి అడ్డొస్తున్న విద్యార్థి సంఘాలను ఎక్కడికక్కడే మూసివేయిస్తూ జర్నలిస్టులను ఇస్తారు రూపంలో మచ్చిక చేసుకుంటూ తన అక్రమాలను కొనసాగిస్తున్నారన్నారు.తనను ప్రశ్నిస్తున్న నిజాయితీ గల ఆచార్యులు, అధ్యాపకులపై తన పైశాచిక ఆనంద ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నారన్నారు. చివరకు మహిళా అధ్యాపకులను కూడా పావులుగా ఉపయోగించుకుంటుండడం గమనిస్తుంటే అధికారుల అండదండలతో ఆచార్య మల్లారెడ్డి విశ్వవిద్యాలయం చుట్టు ప్రతి పరిపాలన అధికార భవనం జల్లడ పట్టినట్టు తిరుగుతూ నీతిపరులను విశ్వవిద్యాలయ అభివృద్ధిని కోరుకుంటూ న్యాయంగా కొనసాగుతున్న వాళ్లను అణిచివేసి అంతం చేసే విధంగా తన అనాధికార హోదాను అధునాతన పద్ధతిలో ఉపయోగించుకుంటూ విశ్వవిద్యాలయ అధికారులను వాడుకుంటుండడం చూస్తుంటే కాకతీయ విశ్వవిద్యాలయంలో పరిపాలన అధికారులు కండ్లు మూసుకున్నట్టుగా ఉందన్నారు సూక్ష్మస్థాయి పరిపాలన రూపాన్ని నిర్మించుకొనిన ఆచార్య మల్లారెడ్డి అవినీతి అక్రమాలను లోతైన కోణంలో ఎలాంటి ఆధారాలు లేకుండా ఎలా కొనసాగించాలో బహుశా తనకు తెలిసినంతగా కాకతీయ విశ్వవిద్యాలయంలో మరెవ్వరికీ తెలవనట్టుగా తన ఆధిపత్యాన్ని బలపరుచుకుంటున్నారన్నారు.కాకతీయ విశ్వవిద్యాలయం పరిపాలన చరిత్రలో ముఖ్యంగా భూకబ్జాదారులను పెంచి పోషించడంలో ఆచార్య మల్లారెడ్డి క్రియాశీలక పాత్ర పోషిస్తున్నట్లు కాకతీయ విశ్వవిద్యాలయ డెవలప్మెంట్ అధికారి ఆచార్య వాసుదేవరెడ్డి రూపంలో ఆధారాలన్నీ మాయం చేయిస్తూ భూకబ్జాదారుల వ్యక్తిగత ఆస్తుల లావాదేవీల ప్రైవేటు భూకబ్జా కేసులు వాదిస్తున్న ప్రైవేట్ న్యాయవాదులకు కేయూ భూముల కేసులను అప్పగించి కాకతీయ విశ్వవిద్యాలయ పరిపాలన భవనాలతో తమాషాలు ఆడుతున్నారన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయానికి అత్యంత బలమైన పునాదులుగా నిలుస్తున్న పాలకమండలి సభ్యులు 2019 నుండి నేటి వరకు ఉన్నతమైన హోదాలో అధికారుల చెప్పుడు చేతల్లో నడుచుకుంటూ విశ్వవిద్యాలయ అభివృద్ధి వ్యతిరేక పనులకు వాళ్ల వాళ్ళ స్థాయిని మించి సహకరిస్తూ విశ్వవిద్యాలయ నాశనంలో ప్రధాన పునాదులుగా నిలుస్తున్నారన్నారు.ప్రస్తుతం కొనసాగుతున్న పాలకమండలి సభ్యులు విశ్వవిద్యాలయంలో నిర్వహించబడుతున్న ప్రతి అధికార కార్యక్రమంలో మునుపెన్నడూ లేని విధంగా ఏకమై ఆచార్య మల్లారెడ్డి రూపంలో నాశనమవుతున్న విశ్వవిద్యాలయాన్ని చూస్తూ సభలపై సంతోషకరమైన పండుగలు చేసుకుంటున్నారన్నారు.పరిపాలన అధికారిక కార్యక్రమంలో అధికార హోదాలో దూరవిద్య కేంద్ర డైరెక్టర్ సీనియర్ ఆచార్యులు సురేష్ లాల్ ప్రతి కార్యక్రమంలో అధికారికంగా పాలకమండలి సభ్యునిగా పాల్గొనే అవకాశం ఉన్నప్పటికీ మిగతా పాలకమండలి సభ్యులు పాలకమండలి సమావేశాల్లో జరుగుతున్న విశ్వవిద్యాలయ వ్యతిరేక నిర్ణయాలపై కనులు మూసుకొని సంతకాలు పెడుతూ వ్యవస్థాపరమైన నిర్ణయాలలో అక్రమాలను పెంచి పోషించడం కోసం అధికారిక నిర్ణయాలపై ఆనంద భరితంగా సంతకాలు పెడుతున్నారన్నారు. కేయూలో అక్రమార్కుల ఆధిపత్యం కొనసాగించుకోవడం కోసం ఎంతటి నీచమైన రాజకీయాల కైనా దిగజారుతున్నారన్నారు.మగధీరుని మోసాలకు హద్దులు లేకుండా పోతుండడంతో అధికార వర్గం అండగా నిలుస్తుండడం తప్పడంలేదన్నారు.సారు సల్లగుండ పైసా సంపాదన కోసం ఎన్ని కక్షలనైనా పెంచి పోషిస్తారని తనకు ఎల్లవేళలా సహకరిస్తున్న అవినీతి ముఠా ఆగడదారులను సూక్ష్మస్థాయిలో పరిశీలిస్తే అర్థమవుతుందన్నారు.అవినీతి అక్రమార్కులకు తను రిజిస్ట్రార్గా ఉన్నప్పుడు మస్తుగా సహకరించారని విద్యార్థి సంఘాలు వాపోతున్నాయన్నారు.మగధీరుని చుట్టూ చెక్కర్లు కొడుతున్న భూకబ్జాదారుల ముఠాకు ఎక్కడ లేని నీక్తి విలువ పెరిగిపోతుందన్నారు.పోలీస్ శాఖ పరంగా రాజకీయపరంగా న్యాయవాదులపరంగా ఉద్యోగాలకు భద్రత కల్పించే పరంగా ఉన్నత అధికారులకు చర్యల కోసం కేయూ అధికారులు లేఖలను సందించడంలో నిలుపుదల చేసే పరంగా కలెక్టర్ నివేదికలను ఎక్కడికక్కడ మాయంచేసే భూకబ్జాదారులకు అత్యంత విలువైన సొమ్ముకు అమ్ముకోవడం పరంగా భూకబ్జాదారులను ప్రశ్నిస్తున్న వాళ్లపై ఎక్కడకక్కడ అణిచివేసే బాధ్యతను చేపట్టే పరంగా ఎక్కడలేని పరపతిని ఇస్తున్నారన్నారు.అనధికార హోదాలో ఆచార్య మల్లారెడ్డికి సెక్యూరిటీ బాధ్యతలు నిర్వహిస్తున్న పాత ఎస్పై ఎవరంటూ విద్యార్థులు తీవ్రంగా హెచ్చరిస్తున్నాయన్నారు.మంచికి మంచి చెడుకు చెడు ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి పని చేస్తున్న కేయూ సిఐ రవికుమార్ కు తెలియకుండానే ఆచార్య మల్లారెడ్డి కేయూలో పనిచేస్తున్న ఒక ఎస్పైని తన చుట్టూ తిప్పుకుంటున్నారన్నారు.విద్యార్థులను ప్రశ్నిస్తున్న జర్నలిస్టును అధికారులను సామాన్యులను బెదిరింపులకు గురి చేయడానికి తన బలనిరూపణగా ఎస్పైని వాడుకోవడం చూస్తుంటే తన అక్రమాలను ఇంకెవ్వడు ప్రశ్నించొద్దనే కోణంలో విశ్వవిద్యాలయంలో అన్నివర్గాలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు.సారు లోనకొచ్చాడంటే ఎస్పై జీబు వెనకాలనే తిరుగుతుండడం బడే గమ్మదిగా ఉందన్నారు.విద్యార్థుల వ్యతిరేకి విశ్వవిద్యాలయాన్ని నాశనం 16 ముక్కలుగా చేస్తుండం పాలన అధికారులు అంతా గర్వంగా భావిస్తున్నారన్నారు.ప్రతిరోజు సాయంకాలం వేళలో వీసీ ఆంటీ రూమ్ లో కూర్చుని పరిపాలన భవనాన్ని వదిలిపెట్టకుండా వీసీ రిజిస్ట్రార్ ప్రిన్సిపాల్ లను నమ్మించి మోసగిస్తున్న న్నప్పటికిని కేయూ లోని పలువురు అక్రమార్కుల ఆగడాలను అధికారులు గుర్తించలేకపోతున్నారన్నారు.ప్రతిరోజు వీసీ రిజిస్ట్రార్ ప్రిన్సిపాల్ చుట్టూ తిరుగుతూ మేమంటే మేము దగ్గర అంటూ ఫోజులు కొట్టే ముఠా కూడా తీవ్రమైన దుష్ప్రచారాలను వాళ్లకు అనుకూలమైన రీతిలో కొనసాగించుకుంటున్నారన్నారు.ఆచార్య మల్లారెడ్డి పరిజ్ఞానమంతా 80 శాతం బలవంతపు అక్రమాలను పెంచి పోషించడం కోసమే ఉపయోగపడుతుందని విద్యార్థులు తీవ్రంగా మండిపడుతున్నారన్నారు.ఆచార్య మల్లారెడ్డి మాయమాటలు నమ్మి వీసీ రిజిస్ట్రార్ ప్రిన్సిపాల్ పతాక స్థాయిలో బదునాలవుతున్నప్పటికిని మల్లారెడ్డి మంచోడని వాళ్లే ప్రచారం చేస్తుండడం విడ్డూరంగా ఉందని విద్యార్థి సంఘాలు చిదరించుకుంటున్నాయన్నారు.విశ్వవిద్యాలయమంతా ఎంతటి నాశనం ఐపోయిన పర్వాలేదు కానీ ఆచార్య మల్లారెడ్డి "మక్కర్ "తనానికి లెక్కలు లేకుండా పోతూ విశ్వవిద్యాలయ పరిపాలనలో కొనసాగుతున్న నియమాలకు తలాతోకా లేకుండా పోతుందని వాటన్నిటి వల్ల అక్రమాలు అవినీతి కోసమే అధికార వర్గం ఆరాటపడుతున్నట్లు పోరాటాలు చేస్తున్నట్లుగా ఒకరిని మించి మరొకరు ఆధిపత్యాన్ని కొనసాగిస్తుండడం నేటికి వీసీ రిజిస్ట్రార్, ప్రిన్సిపాల్, వాటన్నిటిని సూక్ష్మస్థాయిలో పసిగట్టకపోవడం ఎంతో విచారకరంగా ఉందని విద్యార్థులు మనోవేదనను వ్యక్తపరుస్తున్నారన్నారు.విద్యార్థులకు వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టడంలో విద్యార్థులను అణిచివేయడంలో అక్రమ కేసులు పెట్టించడంలో హాస్టల్స్ అవినీతిని విచ్చలవిడిగా ప్రేరేపించి ప్రోత్సహించడంలో ఆచార్య మల్లారెడ్డి తనకు తానే మగధీరుడని విద్యార్థులు తీవ్రంగా చీదరించుకుంటున్నారన్నారు. కేయూలో ఎమ్ స్క్వేర్....ప్లస్.... వి స్క్వేర్....ప్లస్....ఎస్ఆర్ఇ = (ఇస్ ఈక్వల్టు)పిఆర్....సూత్రం మీదనే పరిపాలనంతా నడుస్తుందని విద్యార్థి సంఘాలు భావిస్తున్నారన్నారు.అదే క్రమంలో అవినీతి కోసం ముందస్తుగా తన అనుచర వర్గాన్ని అధికార పదవుల్లో నియమించుకోవడం జరిగిందని విద్యార్థులు తీవ్రంగా విమర్శిస్తున్నారన్నారు.కేయూలో పెరిగిపోతున్న ప్రతి అవినీతి అక్రమాల వెనుక పూర్తిగా ఆచార్య మల్లారెడ్డి హస్తం ఉంటున్నట్లుగా విద్యార్థులు భావిస్తున్నారన్నారు.గతంలో సైబర్ నేరాలకు పాల్పడిన అధికారులు సైతం భూకబ్జాదారుల ముఠాలో చేరిపోయి ఆచార్య మల్లారెడ్డికి సన్నిహితంగా మారిపోయారని విద్యార్థులు తీవ్రంగా హెచ్చరిస్తున్నారన్నారు.ఆచార్య మల్లారెడ్డి రిజిస్ట్రార్ గా కొనసాగిన పదవి కాలంపై విజిలెన్స్ అధికారులచే విచారణ జరిపించాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయన్నారు.అదే క్రమంలో రిజిస్ట్రార్ గా బాధ్యతలు చేపట్టిన రెండు నెలల్లోనే ఆచార్య మల్లారెడ్డి 60 కి పైగా అధికార పదవుల ఆర్డర్స్ మంజూరు చేయడం విశ్వవిద్యాలయ నియమాలను తూట్లు పొడిచిందన్నారు.గత వీసి మెప్పుకోసం అవినీతి అక్రమాలను పెంచి పోషించిన ఆచార్య మల్లారెడ్డి ఐదు పదవుల్లో కొనసాగిన విధానంపై కూడా విజిలెన్స్ విచారణ జరిపించి తగు చర్యలు చేపట్టాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నారన్నారు.గతంలో ఇంజనీరింగ్ కళాశాల ఐటీ, సివిల్ విభాగాలు రెగ్యులర్ కోర్సులుగా కొనసాగుతున్న వాటిని విద్యార్థుల జీవితాలను నాశనం చేయడం కోసం సెల్ ఫైనాన్స్ కోర్సులుగా పరిగణింపచేస్తూ విద్యార్థులను హరిగోశపెట్టిన విధానంపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు హెచ్చరిస్తున్నాయన్నారు.తనకు నచ్చిన అధ్యాపకులు ఎంతటి అక్రమ హోదాలో కొనసాగుతున్న వాళ్లందరికీ జీతాలు చెల్లించడంలో ఆరితేరిన తెలివితేటలను ప్రదర్శించిన మల్లారెడ్డి మెడచుట్టూ 04/2012 నియామక ప్రక్రియ వెంటాడక తప్పదని విద్యార్థులు హెచ్చరిస్తున్నారన్నారు.డాక్టర్ ఇస్తారు కి ఇచ్చిన ఆచార్య పదోన్నతి అక్రమమైనదని తెలిపినప్పటికిని భారీ చేతివాటం చేతులు మారినందున పాలకమండలి సభ్యులు కేయూ అధికారులు అక్రమమైన నిర్ణయాన్ని సక్రమం చేసి చేతులు దులుపుకున్నట్లు విద్యార్థులు తీవ్రంగా హెచ్చరిస్తున్నారన్నారు.విద్యార్థులకు న్యాయంచేసే దగ్గర ఆచార్య మల్లారెడ్డి ఎంత కఠినాతి కఠినంగా వ్యవహరిస్తారో అనేక ఆధారాలు వెలుగు చూసినప్పటికిని అక్రమమైన ఆచార్య పదవిని కట్టబెట్టడం యూనివర్సిటీ చరిత్రలో మరువలేనిదన్నారు.పైగా దానిని సమర్థవంతమైన అధికారులు కూడా ప్రోత్సహిస్తూ ఉండడం శభాష్ అని మెచ్చుకోవడం చూస్తుంటే యూనివర్సిటీ నియమాలు నీటిలో మునిగినట్లే కనిపిస్తుందన్నారు.జైలుకు పోయొచ్చినోనికి కూడా పదోన్నతులు కల్పించిన మహోన్నత వ్యక్తి మగధీరునికి తక్కువ మక్కర్ తనానికి ఎక్కువ అని నిరూపించుకున్నారన్నారు. ఎంతటి నీచానికైనా దిగజారుతూ కేయూ అభివృద్ధిని కుంటుపరచడంలో అనధికార హోదాలో కొనసాగుతూ యూనివర్సిటీలోని స్క్రాబ్ నంత తెక్క పత్రాలు లేకుండా అమ్ముకుంటూ అనధికారంలో అన్నిట్లలో తలదూరుస్తూ ప్రభుత్వానికి అత్యంత చెడ్డ పేరు తీసుకురావడంలో ఆచార్య మల్లారెడ్డి మైక్రోస్థాయి పరిపాలన తెలివితేటలను ప్రదర్శిస్తూ స్థానిక ఎమ్మెల్యేల పలుకుబడిని మంచితనాన్ని తీవ్రంగా నాశనం చేస్తున్నాడన్నారు.పార్ట్ టైం అధ్యాపకుల జీవితాలను పూర్తిగా నాశనం చేయడం కోసం కంకణ బద్ధుడైన ఆచార్య మల్లారెడ్డి పత్రికా సమావేశంలో పార్ట్ టైం అధ్యాపకులకు జరుగుతున్న అన్యాయం పట్ల తాను చేసిన మోసాల పట్ల బహిరంగ చర్చకు రావాలని తీవ్రంగా హెచ్చరిస్తున్నామన్నారు.పార్ట్ టైం అధ్యాపకుల రూపంలో పకడ్బందీ న్యాయం చేయాలని ప్రభుత్వము స్థానిక ఎమ్మెల్యేలు తీవ్రంగా శ్రమిస్తున్నప్పటికిని దానికి పూర్తి భిన్నంగా పార్ట్ టైం అధ్యాపకుల కుటుంబాలను నాశనం చేయడానికి ఆచార్య మల్లారెడ్డి పూనుకోగా ప్రభుత్వ నియమాలను విశ్వవిద్యాలయ నియమాలను తారుమారు చేసి గుంపులో గోవిందా లాగా అందరి సర్వీసు ఆధారాలను ఐక్యపరిచి అధికారులకు ప్రభుత్వానికి తప్పుడు సమాచారం ఇచ్చిన ఘనునిగా మల్లారెడ్డి చరిత్ర సృష్టించారన్నారన్నారు.కేయూలో పెరిగిపోతున్న అక్రమ, అవినీతి ,దందాను,మల్లారెడ్డి మోసాలను ఇకనైనా అరికట్టండంటూ వీసీ ,రిజిస్ట్రార్ ,ప్రిన్సిపాల్ లను విశ్వవిద్యాలయంలో అన్ని వర్గాలు కోరుతున్నాయన్నారు.

# సైబర్ సెక్యూరిటీ కోర్సుల్లో ఆన్‌లైన్‌లో శిక్షణ

**విమలా రెడ్డి (డైరెక్టర్) నేషనల్ అకాడమీ అఫ్ సైబర్ సెక్యూరిటీ**

హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

నేషనల్ అకాడమీ అఫ్ సైబర్ సెక్యూరిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉపాధి అవకాశాలు గల వివిధ కేంద్ర ప్రభుత్వ ఆమోదిత సైబర్ సెక్యూరిటీ & ఎథికల్ హాకింగ్ కోర్సుల్లో ఆన్‌లైన్‌లో శిక్షణకై రాష్ట్ర వ్యాప్తంగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు కోరబడుచున్నవి. ఇంటర్, డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ డిప్లొమా అభ్యర్థులనుండి ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకునేందుకు అర్హులు. కోర్సులు: సైబర్ సెక్యూరిటీ ఆఫీసర్, డిప్లొమా ఇన్ సైబర్ సెక్యూరిటీ & ఎథికల్ హాకింగ్, పీజీ డిప్లొమా ఇన్ సైబర్ సెక్యూరిటీ %ఽ% ఎథికల్ హాకింగ్. శిక్షణ అనంతరం కేంద్రప్రభుత్వ సర్టిఫికెట్స్ ప్రధానం చేయబడును. సైబర్ సెక్యూరిటీ కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులకు దేశ, విదేశాలలో విస్తృత ఉపాధి అవకాశాలు గలవు. సైబర్ సెక్యూరిటీ కోర్సు పూర్తి చేసిన అభ్యర్థులకు ఐటీ, సాఫ్ట్ వేర్ రంగం లో ఇన్ఫర్మేషన్ ఆఫీసర్, ఇన్ఫర్మేషన్ అనలిస్ట్, పెనెట్రేషన్ టెస్టర్, సెక్యూరిటీ ఆర్కిటెక్ట్, ఐటీ సెక్యూరిటీ ఇంజనీర్, సెక్యూరిటీ సిస్టమ్స్ అడ్మినిస్ట్రేటర్ మొదలగు ఉద్యోగావకాశాలు గలవు. ఈ కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులకు



విదేశాలలో అధిక వేతనాలతో ఉత్తమ ఉపాధి అవకాశాలు గలవు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు వెబ్ సైట్ : www.nacsindia.org. ఇతర వివరాలకు సుమప్రదించాల్సిన ఫోన్ నెంబర్: 7893141797.

# వారంలోగా రైతు భరోసా, సన్నాలకు బోనస్..

**ఆ తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు మంత్రి పొంగులేటి...**

హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

స్థానిక సంస్థల ఎన్నికలను వీలైనంత తొందరగా నిర్వహించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. జూన్ నెలాఖరులోగా స్థానిక సంస్థలకు ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయనున్నట్లు తెలిపారు. సోమవారం (జూన్ 16) జరిగే కేబినెట్ సమావేశంలో చర్చించాక ఎన్నికల తేదీ పై స్పష్టత ఇస్తామని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా – తొలుత ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అవి పూర్తయిన వెంటనే సర్పంచ్, మున్సిపల్ ఎన్నికలు జరుగుతాయని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని సూచించారు. గ్రామాల్లో నాయకుల మధ్య సఖ్యత ఉండాలని, – నాయకులు ఎవరైనా సరే ప్రజా సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. ఎన్నికలు రావడానికి 15రోజుల గడువు మాత్రమే ఉంది కాబట్టి.. గ్రామాల్లో చిన్న చిన్న లోటుపాట్లు ఉంటే వాటిని సరిదిద్దుకుని ఎన్నికలకు సిద్ధం అవ్వండని కార్యకర్తలు, నాయకులకు సూచించారు. – రిజర్వేషన్ల ఆధారంగా ఎన్నికల్లో గెలిచే అవకాశాలు ఎక్కువ ఉన్న అభ్యర్థులను మాత్రమే ఎంపిక చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం– ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలను ప్రజల దరిచేర్చడం జరిగిందని అన్నారు. – రాబోయే వారం రోజుల్లోనే అర్హులైన రైతు సోదరులందరికీ కుంట మొదలుకుని ఎన్ని ఎకరాలుంటే అన్ని ఎకరాల వరకు రైతు భరోసా ఇవ్వనున్నట్లు చెప్పారు. సన్నాలకు బోనస్ వారి వారి బ్యాంకు ఖాతాలలో జమా చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఆవశ్యకతను ఆయా గ్రామాల్లో ఉన్న ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత స్థానిక నాయకులదేని చెప్పారు. గ్రామాల్లో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయించుకోవడమే కాదు... వాటి నిర్మాణం పూర్తి చేయించే బాధ్యత కూడా నాయకులు తీసుకోవాలని ఆదేశించారు మంత్రి పొంగులేటి. కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు మంత్రి పొంగులేటి. పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ, కూసుమంచి మండలం, తిరుమలాయపాలెం మండలం, నేలకొండపల్లి మండలానికి చెందిన ముఖ్య నాయకులతో ఒక్కో మండలం వారీగా సమావేశం నిర్వహించిన మంత్రి స్థానిక సంస్థల ఎన్నికలకు జూన్ నెలాఖరున నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉన్నట్లు చెప్పారు.

# డోర్నకల్ ఎమ్మెల్యేను కలిసిన జై భీమ్ చైర్మన్

**తెలంగాణ శాసనసభ డిప్యూటీ స్పీకర్ గా ఎన్నికయ్యాక ఽ మొదటిసారి పరస్పర పలకరింపు**

**ఎస్సీ ఎస్టీలకు జరుగుతున్న అన్యాయాలను డిప్యూటీ స్పీకర్ దృష్టికి తీసుకెళ్లారు**

**రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ ఎస్టీల అభివృద్ధికి దోహదపడాలని కోరినారు**

**డోర్నకల్ లోని పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఎమ్మెల్యేతో కలిసి పాల్గొన్నారు**

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)



తెలంగాణ రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్ జాటోత్ రామచంద్రనాయక్ ను తన నియోజకవర్గంలో మర్యాదపూర్వకంగా కలిసిన జై భీమ్ సంస్థల చైర్మన్ డాక్టర్ బరిగెల శివ.ఈ సందర్భంగా అభివృద్ధి కార్యక్రమాల్లో ఎమ్మెల్యేతో కలిసి పాల్గొని డోర్నకల్ అభివృద్ధి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ప్రధానంగా ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల అభివృద్ధి నిర్మాణం డోర్నకల్ నియోజకవర్గంలో అత్యంత వేగవంతంగా జరుగుతుందనిని దానికి ప్రధాన కారణం ఎమ్మెల్యే చూపుతున్న ప్రత్యేక చోరవేనున్నారు.అభివృద్ధి కార్యక్రమాల్లో డోర్నకల్ నియోజకవర్గం ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించి ఎమ్మెల్యేను అభినందించినట్లు తెలిపారు.ప్రధానంగా రాష్ట్రంలో జరుగుతున్న ఎస్సీ ఎస్టీల అభివృద్ధి నిరోధక చర్యల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరినట్లు తెలిపారు.పలుచోట్ల ఎస్సీ ఎస్టీల అణిచివేత కొనసాగుతుందని డిప్యూటీ స్పీకర్ గా వాళ్లకు రక్షణ కల్పించాల్సిన బాధ్యతను యువ నాయకత్వ లక్షణాలు కలిగిన మేధావి వర్గానికి చెందిన ఎమ్మెల్యేగా బాధ్యతను తీసుకోవాలని కోరినట్లు తెలిపారు.ఎస్సీ ఎస్టీ సామాజిక వర్గంలో ఎంతో ఉన్నతమైన చదువులు కష్టపడి చదువుకొని ఉన్నతమైన ప్రభుత్వ ఉద్యోగాలకు సిద్ధపడుతున్న మేధావి వర్గానికి చెందిన నిరుద్యోగుల పట్ల అత్యంత ప్రేమను కనపరచాలని కోరినారు.అక్రమంగా కేసులలో ఇరు క్కొని ఉన్నతమైన లక్ష్యాలకు దూరం అవుతున్న ఎస్సీ ఎస్టీ యువత పట్ల అత్యంత దయనీయతను కనపరుస్తూ వాళ్లకు రక్షణ కల్పించే విధంగా సేవలందించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్రంలో మరెన్నో అత్యంతమైన పదవులను అధిరోహిస్తూ ఎస్సీ ఎస్టీ మేధావి వర్గానికి వీలైనంతగా చేయూతనిస్తూ అభివృద్ధి చేయాలని మనస్ఫూర్తిగా కోరినట్లు తెలిపారు.ఎమ్మెల్యే రామచంద్రనాయక్ తన స్పందన తెలియజేస్తూ ప్రజా సమస్యల పట్లశక్తి వంచన లేకుండా పోరాటం చేస్తున్న ప్రధాన పత్రిక టీవీ రంగాలకు దీటుగా సమస్యల పరిష్కార మార్గంలో ప్రజలకు అండగా నిలుస్తున్న జై భీమ్ సంస్థ తనకు ఎంతో అభిమానం అని అభినందిస్తూ సంస్థ యజమానిగా యువ ఎడిటర్ గా మరెన్నో స్థానాలకు చేరుకోవాలని జై భీమ్ సంస్థను యజమాని డాక్టర్ బరిగెల శివను మనస్ఫూర్తిగా అభినందించారు.ఈ కార్యక్రమం లో జై భీమ్ ప్రతినిధులు పాలొగొన్నారు.



జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE
సామాన్యుడి ఆయుధంగా



# గెలుపే లక్ష్యంగా యువత పనిచేయాలి

**స్థానిక సంస్థల గెలుపు కొరకు యూత్ నాయకులు కష్టపడాలి**
**యూత్ కాంగ్రెస్ అభివృద్ధిపై స్టేట్ అధ్యక్షుడితో చర్చ**
**యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్**

**పరకాల జై భీమ్ న్యూస్:-**



ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకు ప్రతి యువజన కాంగ్రెస్ నాయకులు కష్టపడాలని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర జక్కిడి శివ చరణ్ రెడ్డి పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ తో అన్నారు.ఆదివారం యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కేఆర్ దిలీప్ సూచనలతో పరకాల నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి నివాసంలో ఆయనను కలిసి యూత్ కాంగ్రెస్ అభివృద్ధిపై చర్చించారు. అనంతరం యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు యువజన కాంగ్రెస్ నాయకులు ముఖ్య పాత్ర పోషించి యూత్ కాంగ్రెస్ అభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని అన్నారు. రాబోయే కాలంలో యువజన కాంగ్రెస్ నాయకులకు రాష్ట్రంలో బంగారు భవిష్యత్తు ఉంటుందని భరోసానిచ్చారు. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో కమిటీల అభివృద్ధికి పాటుపడాలని అన్నారు. ఈ సమావేశంలో అనంతుల భరత్ కుమార్, స్టేట్ జనరల్ సెక్రెటరీ ఎర్రమల్ల రాంరెడ్డి, పరకాల నియోజకవర్గ నాయకులు పోలేపాక కార్తీక్,శ్రీనాథ్ తదితర నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మతిస్థిమితం లేని వ్యక్తి రైలుకింద పడి మృతి

**కాజీపేట రైల్వే ఇన్స్పెక్టర్ నరేష్**



**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

ఆదివారం రోజున సుమారు ఉదయం 8 గంటలకు కలవచర్ల రాజేంద్ర%శీ% (76) తండ్రి మల్లయ్య వడ్రంగి, వినాయక వీధి, ఎల్లాపూర్ గ్రామం హాసన్ పర్తి మండలం అనే వ్యక్తి గత ఆరు నెలల క్రితం నుండి మతిస్థిమితం లేక బాధపడుతుండేవాడు. అదే క్రమంలో ఉప్పల్ రైల్వే స్టేషన్ వైపు వెళ్లే గుర్తుతెలియని రైలుబండి కిందపడి హాసన్ పర్తి యాడ్ వద్ద ఆత్మహత్య చేసుకున్నాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్వహించి వారి బంధువులకు ఆదివారం రోజున అప్పగించనైనది. పూర్తి వివరాలకు హెడ్ కానిస్టేబుల్ రమణారెడ్డి 8712568532 ని సంప్రదించగలరని రైల్వే పోలీస్ ఇన్స్పెక్టర్ నరేష్ తెలిపారు.

# రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా రెడ్ క్రాస్ అవార్డు అందుకున్న పోలీస్ కమిషనర్





**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

అత్యధిక సంఖ్యలో రక్తదానాన్ని చేసేందుకు ప్రోత్సాహించినందుకు గాను వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదివారం రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా రెడ్ క్రాస్ అవార్డు అందుకున్నారు. ప్రపంచ రక్తదాత దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని రాజ్ భవన్ సంస్కృతి కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ మరియు రెడ్ క్రాస్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ జిష్ణుదేవ్ వర్మచేతుల మీదుగా వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ హై బ్లడ్ డోనార్ మోటివేటర్ అవార్డు అందుకున్నారు.

## ముందు “చూపు” చర్యలతో”

# యువత “ప్రాణాలకు” రక్షణ







**ప్రజలకు హన్మకొండ ట్రాఫిక్ పోలీస్ అధికారుల విజ్ఞప్తి**
**యువత ప్రాణాలను రక్షించే పనిలో పోలీస్ అధికారులు**
**యువతను రక్షించడమే ప్రధాన లక్ష్యం హన్మకొండ ట్రాఫిక్ సిఐ సీతా రెడ్డి**

**హన్మకొండ ట్రాఫిక్ పోలీస్ జై భీమ్ న్యూస్:-**

పోలీస్ ఉన్నతాధికారుల సూచనలకు తిరుగులేని విధంగా హన్మకొండ ట్రాఫిక్ పోలీస్ అధికారులు విధుల పట్ల చూపుతున్న అత్యంత శ్రద్ధ అద్భుతాలను సృష్టించగలదని నిరూపిస్తున్నారు. హన్మకొండ ట్రాఫిక్ సీఐ సీతారెడ్డి మండుటెండల్లో నడిరోడ్డుపై గంటల తరబడి విధులు నిర్వహిస్తూ యువత ప్రాణాలను రక్షించే ప్రణాళికలు సిద్ధపరుస్తున్నారు.వర్షంలో తడుస్తూ చలిలో వణుకుతూ వేసవికాలంలో ఎండ తాకిడిని తట్టుకుంటూ తన సహచర పోలీస్ అధికార సిబ్బందికి తను నిర్వహిస్తున్న విధుల పట్ల ఎంత బలమైన సంకల్పాన్ని కలిగి ఉన్నారో తెలుపుతూనే తన కిందిస్థాయి సిబ్బందికి ఆదర్శవంతంగా నిలుస్తున్నారు.శబ్ద కాలుష్య నివారణకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తూ బుల్లెట్ వాహనాల సైలెన్సర్ల ధ్వనులు ఎంతటి ప్రమాదాలను సృష్టిస్తున్నాయో సమాజానికి తెలియపరచడం కోసం అద్భుతమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టి ఆదివారం హన్మకొండ క్రాస్ రోడ్ జంక్షన్ వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రమాదాలను నివారించే బోర్డు అద్భుతంగా ఉందని నగర ప్రజలు కితాబిస్తున్నారు.ట్రాఫిక్ పోలీస్ అధికారులు తెలియజేసిన వివరాల ప్రకారం వాహన ధ్వని కాలుష్యం నానాటికీ మితిమీరుతున్నది. ప్రత్యేకించి ‘బుల్లెట్’ బైక్ పునరాగమనం తర్వాత ఈ సమస్య వికృతరూపం దాల్చింది. అందరూ గాఢనిద్రలో ఉండే అర్ధరాత్రి సమయంలో ప్రశాంతతను భగ్నం చేస్తూ బైకులు వీరవిహారం చేస్తున్నాయి. ఆ బైకులతో వచ్చే ఒరిజనల్ సైలెన్సర్లను తీసివేసి, విపరీత శబ్దాలు చేసే ప్రత్యేక సైలెన్సర్లు బిగించే కారా?నాలు అనేకచోట్ల వెలిశాయి. వాహన ధ్వని కాలుష్య సెక్షన్ 190(2), 1988 మోటారు వాహనాల చట్టం ప్రకారం బైకులతో వచ్చే సైలెన్సర్లను, హారన్లను మార్చడం నిషేధం. ధ్వని కాలుష్యాన్ని పరిమితుల్లో ఉంచడానికి అవసరమైన ఇతర నిబంధనలు ఆ చట్టంలో ఉన్నాయి. పసిపిల్లలు, వృద్ధులు, రోగులు, ఇతర ప్రజానీకం కూడా ఈ బైకుల ధ్వని కాలుష్యంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అసలే విపరీతమైన వత్తిళ్ళతో నిండిన నగర జీవనం, ఈ బైకువీరుల ఆగడాలతో మరింత జటిలమవుతున్నది. ఇప్పటికైనా ఈ సమస్యపై దృష్టి పెట్టి, ప్రజలందరూ ధ్వని కాలుష్య నియంత్రణకు సహకరించాలని హనుమకొండ ట్రాఫిక్ పోలీస్ వారి విజ్ఞప్తి.

# ఆపరేషన్ కగార్‌ను ఆపాలి

**దేశ సంపదను కార్పొరేట్లకు అప్పగించేందుకే ఆపరేషన్ కగార్**
**ఆపరేషన్ కగార్ ను ఆపాలని ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో జూన్ 23న ఛలో రాజ్ భవన్ కార్యక్రమం**
**ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర సమితి**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

దేశ సంపదను కార్పొరేట్లకు అప్పగించేందుకే ఛత్తీస్ గఢ్ లో మావోయిస్టులు, అమాయక గిరిజనులపై క్రూర దాడులు జరిపి భయానక నరమేధాన్ని కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్నదని, ఈ నరమేధ చర్యలు వెంటనే ఆపాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర లు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం హిమాయత్ నగర్ లోని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యాలయం(సత్య నారాయణ రెడ్డి భవన్)లో జరిగింది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర మాట్లాడుతూ మావోయిస్టులతో కేంద్రం చర్చలు జరపాలన్నారు. అటవీ సంపద, ఖనిజాలు, వనరులు, భూమిని.... అంబానీ, అదానీ వంటి బడా కార్పొరేట్లకు అప్పగించే కుట్రలో భాగమే ఆపరేషన్ కగార్ అని వారు విమర్శించారు. ఇటీవల కాలంలో కేంద్ర ప్రభుత్వం జరిపిన క్రూర మావోయిస్టుల హత్యలపై సుప్రీంకోర్టు న్యాయమూర్తితో నిష్పక్షపాత విచారణ చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. శాంతిభద్రతల సమస్యగా సృష్టించి బూటకపు ఎన్కౌంటర్లను చేస్తున్నదని అన్నారు. డెడ్లైన్ విధించి మావోయిస్టులు, ఆ సంస్థలను అంతం చేస్తామంటూ కేంద్రం ప్రకటించడం వెనుక ఆర్ఎస్ఎస్ రహస్య అజెండాను కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్నట్లు వారు ధ్వజమెత్తారు. ఇలాంటి భయానక దాడులను తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు. ఆర్థిక, రాజకీయ, సామాజిక, సాంస్కృతిక సమస్యగా పరిగణించి చర్చల ద్వారా పరిష్కరించాలని సూచించారు. శాంతిభద్రతల సమస్యగా చూడటం సరైంది కాదన్నారు. ప్రజాస్వామ్య హక్కులను కాపాడేందుకు ప్రజలంతా ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. మావోయిస్టులపై దాడుల పేరుతో ఆదివాసీలను చంపుతున్నారని విమర్శించారు. సంపదను బడాబాబులకు ఎలా కట్టబెట్టాలన్నదే మోడీ ప్రభుత్వ లక్ష్యమన్నారు. మావోయిస్టులను సాకుగా చూపి దాడులు చేస్తున్నదని అన్నారు. మోడీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే మావోయిస్టులతో చర్చలెందుకు జరపడం లేదని ప్రశ్నించారు. చర్చలు జరపకుండా వారిని చంపడం ఫాసిస్టు ప్రభుత్వ లక్షణమని విమర్శించారు. ఉగ్రవాదుల సమస్య పరిష్కారానికి పాకిస్తాన్తో సంప్రదింపులు జరుపుతున్న మోడీ ప్రభుత్వం రాజకీయ సమస్య పరిష్కారానికి మావోయిస్టులతో చర్చలెందుకు జరపడం లేదని ప్రశ్నించారు. ప్రజా సమస్యలు పరిష్కారం కాకుంటే మావోయిస్టులు కాకుంటే మరో రూపంలో ప్రతిఘటన వస్తుందన్నారు. ప్రజాస్వామిక హక్కులను కాపాడుకోవడం కోసం ప్రజలు ముందుకొస్తారని చెప్పారు. అందుకే ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో జూన్ 23న అడవుల్లోని ఖనిజ సంపదను, వనరులను కార్పొరేట్లకు దోచిపెట్టే ఆపరేషన్ కగార్”ను ఆపాలని, ఆదివాసీలపై దమనకాండను ఆపాలని, కేంద్ర ప్రభుత్వం కాల్పుల విరమణను ప్రకటించి మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేస్తూ ఛలో రాజ్ భవన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు ప్రకటించారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ వెంకటేశ్వర్లు, నానబాల రామకృష్ణ, బిజ్జ శ్రీనివాసులు, టి. సత్య ప్రసాద్, పేరబోయిన మహేందర్, శ్రీమాన్, కొండల్, రాష్ట్ర సమితి సభ్యులు ఎల్లంకి మహేష్, ఉపేంద్ర, సల్మాన్ బేగ్, శివ కుమార్, రాజేష్, మహమూద్, మాజీద్, మహేష్, మధు తదితరులు పాల్గొన్నారు.




# సిద్దిపేట కలెక్టర్‌గా కే.హైమావతి బాధ్యతల స్వీకరణ

**సిద్దిపేట జిల్లా జై భీమ్ న్యూస్**

సిద్దిపేట ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను జిల్లాలోని ప్రజలకు సమర్థవంతంగా అందించడమే లక్ష్యంగా విధులు నిర్వహిస్తానని నూతనంగా జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన కే.హైమావతి తెలిపారు. శనివారం కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ చాంబర్ లో వేదపండితుల ఆశీర్వచనం తీసుకొని జిల్లా కలెక్టర్ గా కే.హైమావతి బాధ్యతలు స్వీకరించారు. నూతన కలెక్టర్ కు జిల్లా అదనపు కలెక్టర్లు గరీమ అగర్వాల్, అబ్దుల్ హమీద్, ఆర్డీవోలు సదానందం, చంద్రకళ, కలెక్టరేట్ ఏఓ అబ్దుల్ రెహమాన్, వివిధ శాఖల జిల్లా అధికారులు పుష్ప గుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కే.హైమావతి మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలే తన ప్రాధాన్యత కార్యక్రమాలని వాటిని జిల్లా ప్రజలకు సమర్థవంతంగా అందించడమే లక్ష్యంగా కృషి చేస్తానని తెలిపారు. అనంతరం మినీ కాన్ఫరెన్స్ హాల్లో వివిధ శాఖల జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి ఆయా శాఖల జిల్లా అధికారులను పరిచయం చేసుకున్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు జిల్లా ప్రజలకు అందించడమే లక్ష్యంగా విధులు నిర్వహించాలని సూచించారు. అదే విధంగా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బదిలీ పై వెళ్లిన జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరిని మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్ హైమావతికి పూలబోకే అందించారు.



# లోక్ అదాలత్ ద్వారా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 13754 కేసులు పరిష్కారం

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్**

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వరంగల్, హన్మకొండ, జనగామ జిల్లాల్లోని న్యాయస్థాన ప్రాంగణంలోని శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో వరంగల్ పోలీస్ కమిషనరేట్‌కు సంబంధించి మొత్తం 13754 కేసులు పరిష్కారం జరిగాయని వరంగల్ పోలీస్ కమిషనర్ ఓ ప్రకటన తెలియజేసారు. ఈ లోక్ అదాలత్ ద్వారా పరిష్కారమైన వివరాలను వరంగల్ పోలీస్ కమిషనర్ వెల్లడిస్తూ పోలీస్ స్టేషన్లల్లో నమోద్కైన ఎఫ్ఐఆర్ కేసులకు సంబంధించి మొత్తం 991 కేసులు పరిష్కారం కాగా ఇందులో సెంట్రల్ జోన్ పరిధిలో 455 కేసులు, ఈస్ట్‌జోన్ పరిధిలో 258, వెస్ట్‌జోన్ పరిధిలో 278 కేసులు లోక్ అదాలత్ ద్వారా పరిష్కారం అయ్యాయని, అలాగే డిసాస్టర్ మేనేజ్మెంట్ కేసులు 5248 కేసులు, ఈ పెట్టి కేసులు 4701, మోటార్ వెహికిల్ యాక్ట్ కేసులు2551లు పరిష్కరించబడ్డాయి. ముఖ్యంగా సైబర్ నేరాలకు సంబంధించి పెండిరగ్‌లో వున్న 263 సైబర్ కేసుల్లో 1,06,52,078/- రూపాయలు సైబర్ బాధితులు డబ్బులు తిరిగి ఇవ్వాలిందిగా కోర్టు ఉత్తర్వులు జారీచేయడంతో పాటు మరో 44 కేసుల్లో 20,81,188/- రూపాయలు బర్ బాధితులు అందజేయడం జరిగిందని వరంగల్ పోలీస్ కమీషనర్ తెలియజేసారు.



# అర్హులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి

**నామమాత్రంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక**
**నిజమైన లబ్ధిదారుల ఎంపికలో అధికార యంత్రాంగం విఫలం**
**ఇల్లు లేని వారిని కాదని ఇల్లు ఉన్నవారికి,అనార్హులకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించారు**
**వెంటనే అర్హులైన ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి**
**ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ లు**

**ములుగు జిల్లా జై భీమ్ న్యూస్**

ప్రజలకు మాయమాటలు చెప్పి అనేక రోజులుగా ఆశ పుట్టించి ఇల్లు లేని పేదలందరికీ ఏలాంటి పక్షపాతం లేకుండా ఇల్లు లేని ప్రతి పేదవాడికి పక్కా ఇల్లు కట్టిస్తామని మాయమాటలు చెప్పి ప్రజలను నమ్మించి మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ దాదాపుగా అధికారంలోకి వచ్చి 17 నెలలు అయినా పేదవారికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వక పోగా ఇప్పుడు నిజమైన అర్హులకు కాదని కాంగ్రెస్ పార్టీకి అయినవారికి, ఇల్లు ఉన్నవారికి ఇచ్చి నిజమైన ఇల్లు లేని అర్హులైన వారికి ఇల్లు కేటాయించలేదని అన్నారు. తాడ్వాయి మండలంలోని నార్లాపూర్ మేడారం గ్రామంలో జరిగిన ఇందిరమ్మ ఇళ్ల రాని లబ్ధిదారులతో కలిసి బిఆర్ఎస్ పార్టి మండల అధ్యక్షులు దండగుల మల్లయ్య ఆధ్వర్యంలో జరిగిన ధర్నా కార్యక్రమంలో పాల్గొని వారికి ప్రభుత్వం వెంటనే ఇల్లు మంజూరు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి, గోవింద్ నాయక్ లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రివర్యులు సీతక్క, ఎంపీ బలరాం నాయక్ లు జిల్లా ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు జిల్లాలో నిజమైన అర్హులందరికీ ఎలాంటి పక్షపాత ధోరణి లేకుండా ఇల్లులేని పేదవారందరికీ పక్కా ఇల్లు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత ఇల్లు మంజూరు విషయంలో అనేక రకాలుగా షరతులు పెడుతూ కనీసం ఇల్లు లేని నిరుపేదలకు కూడా ఇల్లు మంజూరు చేయకుండా అన్ని రకాల ఉన్నవారికి అయినవారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారని మండిపడ్డారు అంతేకాకుండా జిల్లాలో అనేక చోట్ల కూడా ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక ప్రక్రియ సజావుగా జరగకుండా కేవలం కాంగ్రెస్ పార్టీ నాయకుల కనుసన్నల్లో జిల్లా అధికార యంత్రాంగం పాత్ర లేకుండా ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక జరిగిందని ఈ సందర్భంగా అని అన్నారు. కావున జిల్లా మంత్రివర్యులు సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర ఐఏఎస్ లు వెంటనే కలగజేసుకుని తాడ్వాయి మండలంలో జరిగినటువంటి ఇందిరమ్మ ఎంపిక ప్రక్రియను మరోసారి పునర్ ఆలోచించి నిజమైన అర్హులైన ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఇల్లు లేని వారి పేదింటి సొంతింటి కలను నెరవేర్చే విధంగా కృషి చేయాలని బాధితుల పక్షాన డిమాండ్ చేస్తూ నిజమైన అర్హులకు న్యాయం జరిగే వరకూ వారి తరఫున ప్రధాన ప్రతిపక్ష పార్టీగా వారికి వెంట ఉంటామని ఈ సందర్భంగా తెలియజేశారు. నార్లాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు రాని లబ్ధిదారులతో కలిసి నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బడే నాగజ్యోతి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ లతో పాటు మండల అధ్యక్షులు దండగుల మల్లయ్య,మాజీ జడ్పిటిసి సురేందర్ రెడ్డి మేడారం బోర్డ్ మాజీ చైర్మన్ కాక లింగన్న మాజీ ఎంపీటీసీ కుక్కల శ్రీను, అజ్మీర రతన్ సింగ్, మాజీ సర్పంచ్ గొంది శ్రీధర్, శివరాజ్, మొక్క భాస్కర్ పత్తి గోపాల్ రెడ్డి, కొమరయ్య, సమ్మిరెడ్డి, గోపాలపురం సతీష్, సుభాష్ రెడ్డి, జీడి బాబు, పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు.



# బస్టాండ్ సమీపంలోని షాపులలో పనిచేసే వ్యక్తులకు కౌన్సెలింగ్

**హన్మకొండ బస్ స్టాండ్ దగ్గరలో ఉన్న టీ స్టాల్స్, పాన్ షాప్స్, లాడ్జ్ ల యజమానులకు, వర్కర్స్ కు పోలీస్ స్టేషన్ లో కౌన్సిలింగ్ ఇచ్చిన హన్మకొండ ఇన్స్పెక్టర్ మచ్చ శివ కుమార్.**
**హన్మకొండ పోలీస్ ఇన్స్పెక్టర్ మచ్చ శివ కుమార్.**

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

హన్మకొండ ఇన్స్పెక్టర్ మచ్చ శివ కుమార్ గారు హన్మకొండ బస్ స్టాండ్ పరిధిలో ఉన్న టీ స్టాల్స్, పాన్ షాప్స్, లాడ్జ్ ల యజమానులకు, వర్కర్స్ లను పోలీస్ స్టేషన్ కు పిలిపించి కౌన్సిలింగ్ యిచ్చినారు, ఇన్స్పెక్టర్ బస్ స్టాండ్ పరిధిలో అర్ధ రాత్రి వరకు స్టాల్స్ ఓపెన్ చేసి ఉంచారాదని రాత్రి 10.30 తరువాత షాపులు బంద్ చేయాలనీ, అనవసరముగా రాత్రి వేళల్లో రోడ్ల మీద తిరగొద్దని మరియు లాడ్జ్ ల యజమానులు లాడ్జిలో బస చేసే వారి పూర్తి వివరాలు ఫోన్ నెంబర్ ఆధార్ కార్డ్ వివరాలు తీసుకువాలని, అవి లేకుండా రూంలు కిరాయికి ఇవ్వకూడదని, అసాంఘిక కార్యకలాపాలు లాడ్జిలలో నిర్వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అదేవిదంగా ఎవరైనా వ్యక్తులు గాని వస్తువులు గాని అనుమానస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీస్ వారికి తెలియజేయాలనీ చెప్పడం జరిగింది.



# మేఘనా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ని ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని






**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

హనుమకొండ గోపాల్పూర్ చౌరస్తా వద్ద నూతనంగా నిర్మించబడిన మేఘనా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను ఆదివారం నాడు గౌరవ వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, ఎమ్మెల్యే నాయిని కుమార్తె డాక్టర్ శ్రీగోదా విష్ణువర్ధన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు హాస్పిటల్ యాజమాన్యాన్ని అభినందిస్తూ, ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడమే హాస్పిటల్ యొక్క లక్ష్యంగా ఉండాలని ఆకాంక్షించారు. హనుమకొండ ప్రజలకు మరింత మెరుగైన ఆరోగ్య సేవలు అందించేందుకు ఈ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ కీలక పాత్ర పోషిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తమ ఆహ్వానన్ని మన్నించి విచ్చేసిన ఎమ్మెల్యేకి, అతిథులకు ప్రత్యేకంగా సన్మానించి ధన్యవాదాలు తెలిపిన యాజమాన్యం.

# టీపీసీసీ మహేష్ కుమార్ గౌడ్ ని కలిసిన హుజురాబాద్ యువ నాయకులు



**కరీంనగర్ జిల్లా (హుజురాబాద్) జై భీమ్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు గౌరవ.ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ హైదరాబాద్ తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి హుజురాబాద్ నియోజకవర్గం స్థానిక సంస్థల విషయంపై చర్చించి. యువతకు మంచి అవకాశాలు కల్పించాలని కోరడం జరిగింది. రాజకీయ సమస్యలపై దృష్టి పెట్టాలని పిసిసిని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో హుజరాబాద్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు, పంజాల అరవింద్, హుజూరాబాద్ నియోజకవర్గ ఎన్ఎస్ యుఐ అసెంబ్లీ అధ్యక్షుడు బోయిని హనుమానుప్రసాద్. కమలాపూర్ ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు బొంకూరి కుమార్ యాదవ్, కమలాపూర్ ఎన్ఎస్యుఐ నాయకుడు, బొంకూరి రమేష్ పాల్గొన్నారు.

# మంత్రి వివేక్ వెంకటస్వామిని మర్యాదపూర్వకంగా కలిసిన రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా

**పుష్పగుచ్చం ఇచ్చి హార్థిక శుభాకాంక్షలు తెలిపిన సీపీ, డీసీపీ**



**మంచిర్యాల జిల్లా జై భీమ్ న్యూస్**

ఇసుక మాఫియా, అక్రమ దందాల పై ఉక్కుపాదం మోపాలని ఆదేశించిన మంత్రి. అక్రమాలను ఊపేక్షించేది లేదని అక్రమ దందాలకు ఎవరు పాల్పడిన కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేసిన మంత్రి. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో కొందరి పోలీసుల తీరు పై ఆగ్రహం వ్యక్తం చేసిన మంత్రి..పద్ధతి మార్చుకోవాలని చట్టం ముందు అందరూ సమానులే అని గుర్తించుకోవాలన్న మంత్రి వివేక్ వెంకటస్వామి.

# టీజిఎస్ ఆర్టిసిలో తొలి మహిళా బస్ డ్రైవర్‌గా సరిత



**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

తెలంగాణ ఆర్టీసీలో తొలి మహిళా బస్ డ్రైవర్ గా విధుల్లో చేరిన భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం సీత్య తండాకు చెందిన సరిత. తొలిరోజు హైదరాబాద్ నుంచి మిర్యాలగూడకు బస్ నడిపిన సరిత. గతంలో ఢిల్లీలో డ్రైవర్ గా విధులు నిర్వర్తించిన సరిత.

# వినాయక విగ్రహం తయారీ సమయంలో విద్యుత్ ప్రమాదం

**నలుగురి మంది దుర్మరణం**

**జగిత్యాల జిల్లా జై భీమ్ న్యూస్**

కోరుట్ల పట్టణ శివారులో విషాదం చోటుచేసుకుంది. స్థానికంగా ఉన్న %+ూ% గార్డెన్స్ సమీపంలో వినాయక చవితికి సంబంధించి విగ్రహాల తయారీ చేస్తుండగా అకస్మాత్తుగా విద్యుత్ తీగలు తగలడం వల్ల ఘోర ప్రమాదం జరిగింది. ఈ దుర్ఘటనలో నలుగురు కార్మికులు అక్కడికక్కడే మరణించారని సమాచారం. వినాయక విగ్రహం తయారీ కార్మికులు పనులు చేస్తుండగా, ఒక్కసారిగా పక్కన ఉన్న ఎలక్ట్రిక్ తీగలు స్పర్శకు వచ్చాయి. భారీ శబ్దంతో మంటలు చెలరేగాయి. ఆ వెంటనే అక్కడే ఉన్న నలుగురు వ్యక్తులు విద్యుత్ షాక్‌కు గురై ప్రాణాలు కోల్పోయారు. మరికొందరు తీవ్రంగా గాయపడినట్టు సమాచారం. మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem TV STRUGGLE FOR JUSTICE
సామాన్యుడి ఆయుధంగా



# ఆపరేషన్ కగార్‌ను ఆపాలి

**దేశ సంపదను కార్పొరేట్లకు అప్పగించేందుకే ఆపరేషన్ కగార్**
**ఆపరేషన్ కగార్‌ను ఆపాలని ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో జూన్ 23న ఛలో రాజ్ భవన్ కార్యక్రమం**
**ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర సమితి**




**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

దేశ సంపదను కార్పొరేట్లకు అప్పగించేందుకే ఛత్తీస్ గఢ్ లో మావోయిస్టులు, అమాయక గిరిజనులపై క్రూర దాడులు జరిపి భయానక నరమేధాన్ని కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్నదని, ఈ నరమేధ చర్యలు వెంటనే ఆపాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర లు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం హిమాయత్ నగర్ లోని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యాలయం(సత్య నారాయణ రెడ్డి భవన్)లో జరిగింది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర మాట్లాడుతూ మావోయిస్టులతో కేంద్రం చర్చలు జరపాలన్నారు. అటవీ సంపద, ఖనిజాలు, వనరులు, భూమిని.... అంబానీ, అదానీ వంటి బడా కార్పొరేట్లకు అప్పగించే కుట్రలో భాగమే ఆపరేషన్ కగార్ అని వారు విమర్శించారు. ఇటీవల కాలంలో కేంద్ర ప్రభుత్వం జరిపిన క్రూర మావోయిస్టుల హత్యలపై సుప్రీంకోర్టు న్యాయమూర్తితో నిష్పక్షపాత విచారణ చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. శాంతిభద్రతల సమస్యగా సృష్టించి బూటకపు ఎన్కౌంటర్లను చేస్తున్నదని అన్నారు. డెడ్లైన్ విధించి మావోయిస్టులు, ఆ సంస్థలను అంతం చేస్తామంటూ కేంద్రం ప్రకటించడం వెనుక ఆర్ఎస్ఎస్ రహస్య అజెండాను కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్నట్లు వారు ధ్వజమెత్తారు. ఇలాంటి భయానక దాడులను తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు. ఆర్థిక, రాజకీయ, సామాజిక, సాంస్కృతిక సమస్యగా పరిగణించి చర్చల ద్వారా పరిష్కరించాలని సూచించారు. శాంతిభద్రతల సమస్యగా చూడటం సరైంది కాదన్నారు. ప్రజాస్వామ్య హక్కులను కాపాడేందుకు ప్రజలంతా ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. మావోయిస్టులపై దాడుల పేరుతో ఆదివాసీలను చంపుతున్నారని విమర్శించారు. సంపదను బడాబాబులకు ఎలా కట్టబెట్టాలన్నదే మోడీ ప్రభుత్వ లక్ష్యమన్నారు. మావోయిస్టులను సాకుగా చూపి దాడులు చేస్తున్నదని అన్నారు. మోడీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే మావోయిస్టులతో చర్చలెందుకు జరపడం లేదని ప్రశ్నించారు. చర్చలు జరపకుండా వారిని చంపడం ఫాసిస్టు ప్రభుత్వ లక్షణమని విమర్శించారు. ఉగ్రవాదుల సమస్య పరిష్కారానికి పాకిస్తాన్తో సంప్రదింపులు జరుపుతున్న మోడీ ప్రభుత్వం రాజకీయ సమస్య పరిష్కారానికి మావోయిస్టులతో చర్చలెందుకు జరపడం లేదని ప్రశ్నించారు. ప్రజా సమస్యలు పరిష్కారం కాకుంటే మావోయిస్టులు కాకుంటే మరో రూపంలో ప్రతిఘటన వస్తుందన్నారు. ప్రజాస్వామిక హక్కులను కాపాడుకోవడం కోసం ప్రజలు ముందుకొస్తారని చెప్పారు. అందుకే ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో జూన్ 23న అడవుల్లోని ఖనిజ సంపదను, వనరులను కార్పొరేట్లకు దోచిపెట్టే ఆపరేషన్ కగార్"ను ఆపాలని, ఆదివాసీలపై దమనకాండను ఆపాలని, కేంద్ర ప్రభుత్వం కాల్పుల విరమణను ప్రకటించి మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేస్తూ ఛలో రాజ్ భవన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు ప్రకటించారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ వెంకటేశ్వర్లు, నానబాల రామకృష్ణ, బిజ్జ శ్రీనివాసులు, టి. సత్య ప్రసాద్, పేరబోయిన మహేందర్, శ్రీమాన్, కొండల్, రాష్ట్ర సమితి సభ్యులు ఎల్లంకి మహేష్, ఉపేంద్ర, సల్మాన్ బేగ్, శివ కుమార్, రాజేష్, మహమూద్, మాజీద్, మహేష్, మధు తదితరులు పాల్గొన్నారు.

# నాన్నే నన్ను తీర్చిదిద్దారు

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**



**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

ఫాదర్స్ డే సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తన తండ్రి జన్నేల్ సింగ్ ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు. 'క్రమశిక్షణకు మారుపేరుగా నాన్న నన్ను తీర్చిదిద్దారు. ఆయన వృత్తి రీత్యా ప్రిన్సిపల్ కావడంతో చదువు ప్రాధాన్యాన్ని వివరించారు. సామాజిక సమస్యలు, వాటిని ఎదుర్కొంటున్న ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన కల్పించారు. సివిల్స్ ప్రిపేరయ్యే టైమ్లో ఆయన మోటివేషన్స్ నాలో రెట్టింపు ఉత్సాహం నింపాయి' అని తెలిపారు.

# పీఎం విశ్వకర్మ సిలై మెషీన్ యోజనలో మహిళలకు రూ.15 వేలు

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**



పీఎం విశ్వకర్మ సిలై మెషీన్ యోజనలో మహిళలకు రూ.15 వేలు మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు పీఎం విశ్వకర్మ సిలై మెషీన్ యోజన' పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోంది. కుట్టు మిషన్ కొనుగోలు చేసేందుకు రూ.15,000లను లబ్ధిదారుల ఖాతాలో ప్రభుత్వం నేరుగా జమ చేస్తుంది. టైలర్ షాప్ పెట్టుకునేందుకు అదనంగా రూ.20,000ల లోన్ కూడా ఇస్తోంది. పురుషులు కూడా అప్లై చేసుకోవచ్చు. పూర్తి వివరాలకు https://pmvishwakarma.gov.in/ వెబ్‌సైట్‌ను సందర్శించగలరు.

# హెల్మెట్ లేకుంటే.. వాహనం సీజ్ : మంగపేట ఎస్సై




**మంగపేట. జై భీమ్ న్యూస్**

మంగపేట మండలం ప్రజలకు మంగపేట ఎస్సై సూరి ట్రాఫిక్ సంబంధించిన సూచనలు చేయడం జరిగింది ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదంలో హెల్మెట్ ధరించకపోవడం వలన అనేక ప్రాణాలు కోల్పోవడం జరుగుతుంది కావున మంగపేట ప్రజలు విధిగా హెల్మెట్ ధరించి ప్రయాణాలు చేయాలని సూచించారు అదేవిధంగా మంగపేట పోలీస్ పరిధిలో జరిగిన లోక్ అదాలత్ లో 70 మందికి డ్రంక్ అండ్ డ్రైవ్ లో ములుగు మెజిస్ట్రేట్ ఫైన్ విధించగా పదిమందికి మూడు రోజులు జైలు శిక్ష విధించడం జరిగింది. హెల్మెట్ లేకుండా మందు తాగి వాహనాలు నడిపితే చట్టమైన చర్యలు తీసుకుంటానని ఎస్ఐ సూరి హెచ్చరించడం జరిగింది.

# ప్రతిపక్షమా నువ్వెక్కడ

**సమస్యలపై గళం ఎత్తాల్సిన నోళ్లు మూగబోతున్నాయి ఎందుకో**
**సమస్యలే పరామవాదిగా ఎక్కడ సమస్య ఉంటే అక్కడ ప్రత్యక్షమయ్యే కమ్యూనిస్టులు కాలం చెల్లిందా?**
**తమ ఉనికిని కాపాడుకునే వివిధ పార్టీల ప్రజా నాయకులు మౌనరాగం ఎందుకు వాడుతున్నారు?**
**రానున్నది మాదే రాజ్యం అని చెప్పుకుంటున్న ప్రధాన ప్రతిపక్ష నాయకగణం మౌనం ఎందుకు వీడడం లేదు?**



**ఐనవోలు: (జై భీమ్‌న్యూస్) :**

రాజ్యాంగ నాలుగు స్తంభాల్లో ఎప్పుడూ ముఖ్య ప్రతిపక్షంగా ఉండే రాతలు, మాటలు వ్యవస్థలు దృష్టి ఎందుకు సాధించడం లేదు? హక్కుల కోసమే పుట్టినామనే సంఘాల ప్రతినిధుల జాడ కరువాయే దేగలా భూతద్దంలో సమస్య ఆరోపణలు పరిశీలించి చర్యలు తీసుకునే వ్యవస్థ ఆధిపతులకు సమస్యలు కనిపించకపోవడంలో లోపం ఏంటి? సమస్యలపై గళం ఎత్తాల్సిన నోళ్లు మూగబోతున్నాయి ఎందుకు అని మండల ప్రజలు గుసగుసలాడుతున్నారు. సమస్యలే పరమ వాదిగా ఎక్కడ సమస్య ఉంటే అక్కడ ప్రత్యక్షమయ్యే కమ్యూనిస్టుల కాలం చెల్లిందా అని ప్రశ్నిస్తున్నారు. తమ ఉనికిని కాపాడుకునే వివిధ పార్టీల ప్రజా నాయకులు మౌనరాగం ఎందుకు వాడుతున్నారు? వ్యవస్థను మార్చేందుకు లోపాలను ప్రశ్నించేందుకు సమస్యలను అడిగేందుకు ప్రజలను చైతన్య పరిచేందుకు అధికారులు దృష్టికి చేరెందుకు పాలకుల పనితనాన్ని మెరుగుపరచడానికి ప్రయత్నిస్తున్న నోళ్లను ముగించేందుకు వారిని అడ్డు తొలగించేందుకు ప్రయత్నిస్తున్న సంఘవిద్రోహశక్తుల ప్రయత్నాలు తిప్పికొట్టేందుకు ప్రజలు సన్నద్ధమవుతున్నారని బహిరంగంగా ప్రకటించారు మండలంలో గ్రామాల వారీగా ఎన్నో సమస్యలు ఉన్నప్పటికీ ప్రతిపక్ష నాయకుల నోరు ఎందుకు మూగబోతుందో అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అధికార పార్టీకి అమ్ముడుపోయారని మండల వాసులు గుసగుసలాడుతున్నారు.

# కోడి పందేలు అడుతున్న వ్యక్తులు పట్టివేత

**ఏటూరు నాగారం. జై భీమ్ న్యూస్**




కోడి పందెలు అడుతున్న 5 గురు వ్యక్తులను ఏటూరునాగారం పోలిసులు పట్టుకుని అరెస్టు చేశారు. ఏటూరునాగారం మండలం దోడ్ల కొత్తూరు గ్రామంలోని ఉన్నత పాఠశాల సమీపంలో కొంత మంది కోడి పందెలు అడుతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు ఈ రోజున సాయంత్రం ఏటూరునాగారం సీఐ అనుముల శ్రీనివాస్, ఏస్ఐ రాజ్‌కూమార్, పి ఎస్ ఐ నరేష్ అధ్వరంలో కోడి పందెలు అడుతున్న స్థావరాలపై ఆకస్మిక దాడులు నిర్వహించడం జరిగింది. ఈ దాడులలో కోడి పందెలు అడుతున్న 5 గురు వ్యక్తులు ఇస్లావత్ లక్ష్మన్, తోర్రం బక్కయ్య, ఏరికొండ రామకృష్ణ,నిమ్మల ఏడుకోండలు, మడికంటి రణదీర్‌లను పట్టుకుని ఏటూరునాగారం పోలిస్ స్టేషన్‌కు తరలించడం జరిగింది. పట్టుబడిన 5 గురి వ్యక్తుల వద్ద నుండి 4 కోడి పుంజులు, 24370రూ.. వేల నగదు స్వాధీన పరుచుకోని వారి పైన కేసు నమోదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్‌లు సతీష్, గోపి, అజయ్, హరీష్ నరేష్‌లు పాల్గొన్నారు.

# బాసరలో విషాద ఘటన...

తెలంగాణలోని నిర్మల్ జిల్లాలో ఆదివారం తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ప్రఖ్యాత పుణ్యక్షేత్రమైన బాసరలో గోదావరి నదిలో పుణ్యస్నానానికి వెళ్లిన ఐదుగురు యువకులు నీట మునిగి ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనతో బాసరలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతులంతా హైదరాబాద్‌లోని చింతల్ ప్రాంతానికి చెందిన ఒకే కుటుంబ సభ్యులు కావడం గమనార్హం. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, రాజస్థాన్‌కు చెందిన ఒక కుటుంబం హైదరాబాద్‌లో స్థిరపడింది. ఈ కుటుంబంలోని మొత్తం 18 మంది సభ్యులు ఆదివారం బాసరలోని సరస్వతీ అమ్మవారి దర్శనం కోసం, అలాగే గోదావరి నదిలో పుణ్యస్నానం ఆచరించేందుకు వచ్చారు. ఆలయ దర్శనానికి ముందు, సంప్రదాయం ప్రకారం నదిలో స్నానం చేసేందుకు వెళ్లారు. ఈ క్రమంలో ఐదుగురు యువకులు నదిలోకి దిగి, నీటి ప్రవాహంలో లోపలికి వెళ్లారు. నీటి లోతుపై సరైన అంచనా లేకపోవడంతో వారు ఒక్కసారిగా మునిగిపోవడం ప్రారంభించారు. నది ఒడ్డున ఉన్న కుటుంబ సభ్యులు ఇది గమనించి కేకలు వేశారు. స్థానికులు వెంటనే స్పందించి వారిని కాపాడేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయింది. సమాచారం అందుకున్న పోలీసులు, నిపుణులైన ఈతగాళ్ల సహాయంతో నదిలో గాలింపు చర్యలు చేపట్టి ఐదుగురి మృతదేహాలను వెలికితీశారు. ఇటీవల ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాల కారణంగా గోదావరి నదిలో నీటి ప్రవాహం పెరిగిందని అధికారులు తెలిపారు. మృతులను రాకేశ్, వినోద్, మదన్, రుతిక్, భరత్‌లుగా గుర్తించారు. వీరంతా 20 ఏళ్ల లోపు వయస్సు వారే కావడం మరింత ఆవేదనకు గురిచేస్తోంది. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం భైంసా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గోదావరి ఘాట్ వద్ద తరచూ ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని, అధికారులు తక్షణమే తగిన భద్రతా చర్యలు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఈ దుర్ఘటనపై రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఐదుగురు యువకుల మృతి వార్త తనను తీవ్రంగా కలచివేసిందని ఆయన అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నదులు, నీటిపారుదల ప్రాజెక్టుల వద్దకు వెళ్లే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జలాశయాలు, నదులు, ప్రాజెక్టుల వద్ద లోతును తెలియజేస్తూ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ ఏడాది జనవరిలో కొండపోచమ్మ జలాశయంలో ఐదుగురు హైదరాబాద్ విద్యార్థులు సెల్ఫీ తీసుకునే ప్రయత్నంలో నీట మునిగి చనిపోయారని, అలాగే వారం రోజుల క్రితం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మేడిగడ్డ బ్యారేజీలో ఆరుగురు యువకులు గల్లంతయ్యారని మంత్రి గుర్తుచేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అధికారులకు స్పష్టం చేశారు.

# 4 గంటలకు నిద్ర లేవడం వల్ల ఏం జరుగుతుందో తెలుసా..?

మారిన మన జీవన విధానం కారణంగా అలాగే ఉద్యోగరీత్యా మనలో చాలా మంది ఆలస్యంగా నిద్రిస్తున్నారు. దీంతో వారు ఆలస్యంగా మేల్కొంటున్నారు. పూర్వకాలంలో త్వరగా నిద్రించి ఉదయం 4 లేదా 5 గంటల లోపే నిద్రలేచి వారి పనులు వారు చేసుకునే వారు. కానీ నేటి తరుణంలో చాలా మంది రాత్రి 11 నుండి 12 వరకు మేల్కొని ఉండి ఆలస్యంగా నిద్రపోతున్నారు. అలాగే చాలా మంది నిద్రలేమి కారణంగా రాత్రి ఎప్పటికో నిద్రిస్తున్నారు. దీంతో ఉదయం పూట అలస్యంగా మేల్కొంటున్నారు. అయితే ఉదయం పూట ఆలస్యంగా మేల్కొనడం వల్ల మనకు నష్టమే తప్ప ఎటువంటి లాభం ఉండదని అదే త్వరగా నిద్రించి త్వరగా మేల్కొనడం వల్ల మన ఆరోగ్యానికి, అందానికి ఎంతో మేలు కలుగుతుందని నిపుణులు చెబుతున్నారు.ఉదయం పూట త్వరగా లేవడం వల్ల మనకు కలిగే ప్రయోజనాలు తెలిస్తే అందరూ ఉదయం త్వరగా మేల్కొంటారని నిపుణులు చెబుతున్నారు. అసలు ఉదయం పూట మనం ఎందుకు త్వరగా లేవాలి%ొా%

ఉదయం పూట త్వరగా మేల్కొనడం వల్ల మనకు కలిగే ప్రయోజనాలు ఏమిటి.. అన్న వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం. ఉదయం త్వరగా మేల్కొవడం వల్ల మన పనితీరు మెరుగుపడుతుంది. అలాగే ఉదయం త్వరగా లేవడం వల్ల మన జీవితంలో అభివృద్ధి ఉంటుంది. మనం విజయం వైపు అడుగులు వేయగలుగుతాము. మన ఆలోచనా విధానం మారుతుంది. మనం మరింత తెలివిగా ఆలోచించగలుగుతాము. మనం పని చేసుకోవడానికి తగినంత సమయం లభిస్తుంది. అదే విధంగా ఉదయం పూట త్వరగా లేవడం వల్ల మనం చక్కటి అల్పాహారాన్ని తీసుకోగలుగుతాము. రోజంతా ఉత్సాహంగా ఉండగలుగుతాము. అలాగే త్వరగా మేల్కొవడం వల్ల శరీరానికి తగినంత నిద్ర లభిస్తుంది. అలసట దరి చేరకుండా ఉంటుంది. అంతేకాకుండా ఉదయం త్వరగా లేవడం వల్ల మానసిక ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. ఒత్తిడి మన దరి చేరకుండా ఉంటుంది. ఉదయం పూట త్వరగా లేవడం వల్ల మనం పని చేసే చోటుకు త్వరగా చేరుకోగలుగుతాము. దీంతో ట్రాఫిక్ బాదలు కూడా ఉండవు. అలాగే ఉదయం పూట త్వరగా లేవడం వల్ల మనం వ్యాయామం చేయడానికి తగినంత సమయం ఉంటుంది.